# భం గురువాణి

ఏప్రిల్ 10, 2025 సంచిక : 246


## దేవుడిని ఎలా ఆరాధించాలి ?

హిందువులకయినా, ముస్లింలకయినా, క్రైస్తవులకయినా దేవుడు ఒక్కడే. మరి ఆ దేవున్ని మనం ఎలా ఆరాధించాలి, ఎలా పూజించాలి?

మన దేవున్ని యాంత్రికంగా పూజ చేస్తున్నాం! భావసంపద కలిగిన హృదయంతో పూజ చేయాలి. భావసంపద ఉన్న హృదయంలోనే ఆ హరుడు, ఆ భగవంతుడు తన ప్రకాశాన్ని చూపిస్తాడు. మరి ఆ భావ సంపద కలిగిన హృదయం మనలో నూటికి 90 శాతం మందికి లేదు.

మనం ఆ పరమాత్మున్ని ఎలా భావించి పూజించాలంటే “రక్షించే రక్షకుడా! పాలించే పాలకుడా! కరుణించే కరుణామయుడా! నీవే ఒక యజ్ఞమైతే నేను ఒక సమిధనగుదును. నీవే సూర్యుడివైతే నేనొక కిరణమ



గుదును. నీవే అడవి అయితే అందులో నేనొక చెట్టునగుదును. నీవే ఎడారి అయితే నేనొక ఇసుక రేణువగుదును. నీవే సముద్రం అయితే అందులో నేనొక



నీటి బిందువగుదును. నీవే ద్రవ్యరాశివి అయితే అందులో నేనొక అణువు నగుదును. నీవే ప్రపంచమయితే అందులో నేనొక ప్రాణినగుదును. ఓ పరమాత్ముడా! ఈ విధంబుగా ఎల్లప్పుడు నేను నీతోనే యుండెదను. నీలోనే లీనమయి పరమానందం పొందెదను."

కనుక శిష్యభక్తాదులారా ! మీరందరూ కూడా ఆ దేవున్ని ఆ పరమాత్మున్ని భావసంపద కలిగిన హృదయంతో పైన చెప్పిన విధంగా పూజించి, ఆయన కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాను.




శ్రీశ్రీ సద్గురు బాబా అన్వరానంద వారి వేదాంతోపన్యాసము నుండి గ్రహింపబడినది.